పీలేరు : బారులు తీరిన మహిళా ఓటర్లు

కడపలో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కడప కలెక్టర్ విజయ్‌రామరాజు

అధికారులకు సూచనలిస్తున్న అన్నమయ్య జిల్లా జెసి తమీమ్ అన్సారియా

పులివెందులలో ఓటు వేస్తున్న టిడిపి పట్టభద్రుల అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డి

మండలి పోరు ప్రశాంతం

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంలో కడప, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పకడ్బందీ బందోస్తు మధ్య పోలింగ్ నిర్వహించింది. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల నియోజకవర్గ కేంద్రాల్లోని రెండేసి పోలింగ్ బూత్‌ల పరిధిలో అధికార వైసిపి బరితెగించి టిడిపి ఎమ్మెల్సీ బి.టెక్ రవి వాహనంపై రాళ్ల దాడులు, ప్రొద్దుటూరు ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అధికార వైసిపి నేత మధ్య ఘర్షణ చోటుచేసుకోవడం, అక్కడక్కడా వైసిపి పోలరైజేషన్‌లో భాగంగా నగదు పంపిణీ, దొంగఓట్లకు పాల్పడడం వంటి స్వల్ప ఘర్షణలు మినహా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముగియడం ఉపశమనం కలిగించింది.

- కడపలో పట్టభద్ర పోలింగ్ 72.01 శాతం
- ఉపాధ్యాయ పోలింగ్ 91.31 శాతం
- అన్నమయ్యలో పట్టభద్ర పోలింగ్ 68.31 శాతం
- ఉపాధ్యాయ ఓట్ల పోలింగ్ 93.36 శాతం
- కడప, వేంపల్లెలో దొంగ ఓట్ల జోరు
- టిడిపి, వైసిపి నేతల మధ్య వాగ్వాదం
- కడప, ప్రొద్దుటూరు, మైదుకూరుల్లో నగదు పంపిణీ?
- లింగాలలో ఎమ్మెల్సీ బి.టెక్ రవి కారుపై రాళ్లదాడి

రాళ్లదాడిలో ధ్వంసమైన బిటెక్ రవి కారు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/రాయచోటి

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్కంఠ నెలకొంది. ఎన్నిక బరిలో 39 మంది పట్టబధ్ర, 12 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు నిలిచారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కడప, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలు అన్బురాజన్, హర్షవర్ధన్‌రాజు

కడప జడ్‌పి ప్రాంగణంలోని పోలింగ్ కేంద్రంలో ఎండలో బారులు తీరిన ఓటర్లు

కడప, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగాలు 212 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కడప జిల్లాలోని 36 మండల కేంద్రాల్లో 131 పోలింగ్ కేంద్రాల్లో 93 పట్టభద్ర, 38 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల పరిధిలో 81 పోలింగ్ కేంద్రాల్లో 51 పట్టభధ్ర, 30 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాల్లో పెద్దఎత్తున ఓటర్లు బారులు తీసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కడప జిల్లాలోని మరియాపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఆవరణలో ఎండ వేడిమి బారి నుంచి రక్షణకు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది.

మధ్యాహ్నం నుంచి ఊపందుకున్న పోలింగ్

జిల్లాలో సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు పోలింగ్ మందకొడిగా నడిచింది. మధ్యాహ్నం అనంతరం పోలింగ్ వేగం ఊపందుకుంది. జిల్లాలో పోలింగ్ ముగిసే సమయానికి పట్టభధ్ర పోలింగ్ 72.01శాతం, ఉపాధ్యాయ పోలింగ్ 91.31 శాతం, అన్నమయ్య జిల్లాలో పట్టభధ్ర పోలింగ్ 68.31 శాతం, ఉపాధ్యాయ పోలింగ్ 93.36 శాతం నమోదైంది. ఉభయ జిల్లాల్లోని పోలింగ్ కేంద్రా ల్లో వైసిపి నేతల ఓటింగ్ పోలరైజేషన్ వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేశారు. ఫలితంగానే మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 6.30 పోలింగ్‌వేగం ఊపందుకుంది. రాయచోటి, ప్రొద్దుటూరులోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6.30 గంటల వరకు పోలింగ్ కొనసాగడం గమనార్హం.

బరితెగించిన అధికార వైసిపి

కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందుల నియోజకవర్గాల్లో అధికార వైసిపి బరితెగింపునకు పాల్పడింది. ఫలితంగా జిల్లాలో పలుచోట్ల ఘర్షణ వాతావరణం ఏర్పడింది. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వారీగా వైసిపి నాయకత్వం తమ కేడర్‌ను వినియోగించుకుని ఓటింగ్ పోలరైజేషన్ వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేసింది. కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో అధికార వైసిపి పట్టభద్రులకు రూ.వెయ్యి, ఉపాధ్యాయులకు రూ.5 వేలు చొప్పున పోలింగ్ కేంద్రం వెలుపలి ప్రాంతాల్లో తిష్టవేసి పంపిణీ చేయడం విశేషం. మధ్యాహ్నం అనంతరం కడప, అన్నమయ్య జిల్లాలోని మున్సిపల్ ఉర్దూ పాఠశాల, వేంపల్లి, లింగాల, ప్రొద్దుటూరు, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిడైట్, గాలివీడు ప్రాంతాల్లోని ఏజెంట్ల నియామకం పట్ల అభ్యంతరాలు, పలువురు వాలంటీర్ల సహాయంతో పెద్దఎత్తున దొంగఓట్ల జోరు కొన సాగింది. కడప, వేంపల్లి పోలింగ్ కేంద్రాల్లో దొంగఓట్ల పోలింగ్‌ను గుర్తించినప్పటికీ ఆశించిన ఫలితం కనిపించలేదని తెలిసింది.

పులివెందులలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి

కడప మహిళా కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న బద్వేల్ ఎంఎల్‌ఎ

ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కొరముట్ల, డిసి గోవిందరెడ్డి

బి.టెక్ రవి వాహనంపై రాళ్లదాడి

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి ఎమ్మెల్సీ బి.టెక్ రవి వాహనంపై రాళ్లదాడి చోటుచేసు కుంది. అధికార వైసిపి, టిడిపి కార్యకర్తలు బాహాబాహీ తలపడడం తీవ్ర ఉద్రిక్తతలకు దారిసింది. వేంపల్లి మండల పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం నుంచి జోరుగా దొంగఓట్ల పోలింగ్ చోటుచేసుకుంది. ప్రతిపక్ష, పిడిఎఫ్ అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఆశించిన ఫలితం కనిపించని వాతావరణం ఏర్పడింది. ప్రొద్దుటూరులో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్ మధ్య బాహాబాహీ ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. కడప ఎఎస్‌పి తుషార్ డూడీ, ప్రొద్దుటూరు డిఎస్‌పి జోక్యంతో ఘర్షణ సద్దుమణిగింది.

కడపలో పోలరైజేషన్ జోరు!

జిల్లా కేంద్రమైన కడప మున్సిపల్ ఉర్దూ పాఠశాల అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎర్రముక్కపల్లి సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో దొంగఓట్ల చలామణిని అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం వంటి ఘటనలతో స్వల్ప వివాదాలు చోటుచేసుకోవడం గమనార్హం.

సమావేశంలో మాట్లాడుతున్న వయోవృద్ధులు

రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశవ్యాప్తంగా నివసిస్తున్న వయోవృద్ధులకు కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ సోమవారం డిమాండ్ చేశారు. మదనపల్లి జి.ఆర్.టి హైస్కూల్‌లో అసోసియేషన్ కార్యదర్శి బాషా, ఉపాధ్యక్షులు జగన్మోహన్, శకుంతలమ్మ, ఉస్మాన్ సాహెబ్‌తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వయోవృద్ధులకు రైల్వే రాయితీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ద్వారా రైల్వే రాయితీని సీనియర్ సిటిజన్స్ కోసం పునరుద్ధరించమని అభ్యర్థిస్తూ పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశం చర్చించాలని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి లేఖ అందజేశామన్నారు. రైల్వే రాయితీ గురించి ఏపీ వయోవృద్ధుల తరపున మాట్లాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. మాజీ కరస్పాండెంట్ జీవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ చంద్రశేఖర్ అర్బన్ మొబలైజేషన్ గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో కృష్ణ కుమార్, ధనలక్ష్మి, శకుంతలమ్మ, కృష్ణమూర్తి, రామచంద్రయ్య, జాయింట్ సెక్రెటరీ నాగరాజులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో జెసి పరిశీలన

ప్రజాశక్తి-రాయచోటి

సోమవారం స్థానిక రాయచోటిలోని ప్రభుత్వ డైట్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆమె ప్రభుత్వ డైట్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఆ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో పరిస్థితిని పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసులు తదితర పోల్ డ్యూటీలో ఉన్న వివిధ అధికారులకు పోలింగ్ ప్రక్రియను సజావుగా జరిగేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆమె వెంట ఆర్‌డిఓ రంగస్వామి, తాహశీల్దార్ ప్రేమంత కుమార్, అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐనరసింహారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

నేటి నుంచి లోకేష్ పాదయాత్ర పునఃప్రారంభం

ప్రజాశక్తి-కురబలకోట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలంలోని కంటేవారిపల్లె నుంచి మంగళవారం నుంచి పునఃప్రారంభం కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా యువగళం పాదయాత్రకు 12, 13వ తేదీల్లో విరామం ప్రకటించారు. 42వ రోజు పాదయాత్ర 14వ తేదీ కంటేవారిపల్లి నుంచి ప్రారంభమవుతుందని పార్టీ శ్రేణులు ప్రకటించాయి. కండ్లమడుగు క్రాస్, హార్సిలీహిల్స్ క్రాస్, మద్దయ్యప్పగారిపల్లె, మొగసాలమర్రి, కుమ్మరపల్లి, నాయనిబావి పంచాయతీ పరిధిలోని గుట్టపాలెం విడిది కేంద్రం వరకు పాదయాత్ర సాగుతుంది. ఆయా ప్రాంతాల్లో స్థానికులు, బిసి సామాజిక వర్గీయులు, మహిళలు, డెయిరీ రైతులతో మాటామంతి, ముఖాముఖి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. లోకేష్ పాదయాత్రకు పార్టీశ్రేణులు భారీగా చేస్తున్నారు. రాత్రికి గుట్టపాలెం వద్ద బస చేస్తారు. ఇప్పటి వరకు లోకేష్ నడిచిన దూరం 529.1 కిలోమీటర్లు సాగింది. లోకేష్ హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వచ్చి అక్కడి నుంచి విడికి కేంద్రానికి చేరుకుంటారు.

'విద్యావంతులు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తారు'

ప్రజాశక్తి కడప అర్బన్

విద్యావంతులు విజ్ఞతతో ఓటు వేసి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించబోతున్నారని సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులుగా పోటీ చేసిన వారి మద్దతు దారులు, బూతుల వద్ద 'పోలీసుల సాక్షిగా' ఓటర్లను ప్రభావితం చేస్తూ, ప్రలోభాలకు గురి చేస్తూ, డబ్బు పంపిణీ చేశారని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులకు, జిల్లా పోలీస్ అధికారులకు తెలియజేసినా ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. కంటి తుడుపు మాటలతో కాలం వెల్లబుచ్చారని విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని తెలిపారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడే ప్రతిభావంతులైన విద్యావంతులను ఎన్నుకునే ఈ ఎన్నికల్లోనూ సాధారణ ఎన్నికల లాగా ప్రలోభాలు, దౌర్జన్యాలు, అసాంఘిక శక్తులతో అక్రమాలు అప్రజాస్వామిక పద్ధతులన్నీ ప్రయత్నించిందని పేర్కొన్నారు. ఇది 'ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ' చేసే విధానమని తెలిపారు. దీనిని విద్యావంతులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, కచ్చితంగా, విజ్ఞతతో, ఆలోచించి ఓటు వేసి, పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తున్నారని చెప్పారు. 2024 జరగబోవు అసెంబ్లీ ఎన్నికలకు, జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు 'సెమీఫైనల్‌గా పరిగణించి వైసిపి ప్రభుత్వం రూ.150 కోట్ల పైగా ఖర్చు చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వారికి, భంగపాటు తప్పదు హెచ్చరించారు. సిద్ధవటం మండలంలో పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు ఎన్నికల ఏజెంట్‌గా సురేష్ బాబు ఉదయం 6 గంటలకు వెళ్లి ఏజెంట్ ఫారం, ఫొటోలు, ఓటర్ ఐడెంటి కార్డు ఇచ్చి పోతుల నాగరాజు తరుపున ఏజెంట్‌గా కూర్చుం టున్నానని చెప్పినా, స్థానిక పోలింగ్ బూత్ ఆఫీసర్, ఎన్నికల నిబంధనలకు భిన్నంగా, ఎమ్మెల్సీ ఓటు ఉంటేనే ఏజెంట్‌గా కూర్చునే అర్హత ఉంటుందని మిస్‌లీడ్ చేశారని చెప్పారు. ప్రతిపక్షాల ఏజెంట్లు లేకుండానే పోలింగ్ జరిపించారని పేర్కొన్నారు. వారిని వెంటనే రాష్ట్ర ఎన్నికల అధికారి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గాంధీ స్కూల్ వద్ద సాక్షాత్తు నగర ప్రథమ పౌరులు మేయర్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించుతూ , మీటింగు నిర్వహించారని దీనికి ప్రత్యక్ష సాక్షులు పోలీసులేనని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిద్రపోతుందని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, రామ మోహన్, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఆర్ఐఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్ఐఒ రమణరాజు పేర్కొన్నారు. సోమవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 92 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉంటాయన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. మొదటి సంవత్సరం 18,377 మంది, ద్వితీయ సంవత్సరం 24,696 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సిసి కెమెరాల నిఘాలో పటిష్ట భద్రత కల్పించామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలన్నీ ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా జిల్లా ఆర్ఐఒ కార్యాలయంలో, ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక హై పవర్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. 4 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 మంది సిట్టింగ్ స్క్వాడ్, 10 సెంట్ కస్టోడియన్లుగా నియమించామన్నారు. సమస్యలు ఉంటే ఆర్ఐఒ కార్యాలయంలోని కంట్రోల్ రూం నంబరు 08562-244171కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి సెల్ ఫోన్స్, యూట్యూబుల ద్వారా వచ్చే ఎలాంటి పుకార్లను నమ్మవద్దని కోరారు.

వాగ్దేవి వరపుత్రిక మొల్లమాంబ

- సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు

ప్రజాశక్తి-కడప అర్బన్

మొల్లమాంబ వాగ్దేవి వరపుత్రిక అని తన రామాయణంలో శివకేశవ అభేదంతో శ్రీరామ దర్శనం చేసిన మహా సాధ్వి అని మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు శ్లాఘించారు. సోమవారం నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో ఉన్న మొల్ల విగ్రహానికి తొలుత పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొల్ల సాహితీ జయంతి మహోత్సవాలు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని తెలిపారు. ఆమె జన్మస్థలికి మొల్ల గోపవరం మండలంగా పేరు పెట్టాలని కోరారు. కడపలో మొల్ల తెలుగు అకాడమీ ఏర్పాటు చేయాలని, మొల్ల రామాయణం వ్యాఖ్యానంతో యోగి వేమన యూనివర్సిటీ ముద్రించి అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. మరో భద్రాద్రి గా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీరామ క్షేత్రంలో మొల్ల విగ్రహం పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం ఉపాధ్యక్షుడు పెండ్లిమర్రి మల్లయ్య, మహిళా కార్యదర్శులు ముడిపల్లి పార్వతమ్మ, పి.పార్వతి పాల్గొన్నారు. అనంతరం బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ మొల్లమాంబ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

15న ప్రత్యేక విద్యుత్ అదాలత్

కడప : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై 'ప్రత్యేక విద్యుత్ అదాలత్' ఈనెల 15న ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విద్యుత్ కార్యాలయంలో నిర్వహిస్తామని మైదుకూరు డివిజన్ విద్యుత్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.వి.రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, దువ్వూరు బద్వేలు, గోపవరం, అట్లూరు, బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై రాత పూర్వక ఫిర్యాదు ద్వారా మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విద్యుత్ కార్యాలయంలో తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాహుల్ ప్రధానమంత్రి కావడమే లక్ష్యం

మదనపల్లె అర్బన్ : ఎన్ని పార్టీలు వచ్చినా దేశానికి కాంగ్రెస్ పార్టీ తల్లిలాంటిదని తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని మదనపల్లె పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జి గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తామని ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న కాంగ్రెస్ పార్టీ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. బిజెపి పాలనలో ధరల పెరుగుదలతో సామాన్య జనం అల్లాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన మాజీ షాజహాన్ బాష వెంట నడవలేక పోతున్నందుకు బాధగా వున్న కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని ప్రకటించారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఫీల్డ్ జిఎం నవనీత్‌కుమార్

యూనియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలకడ

యూనియన్ బ్యాంక్ సేవలను మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని విజయవాడ ఫీల్డ్ జనరల్ మేనేజర్ నవనీత్ కుమార్ లబ్ధిదారులను కోరారు. సోమవారం మండల కేంద్రమైన కలకడలో యూనియన్ బ్యాంకును పాత భవనము నుండి నూతన భవనములోకి మార్చిన సందర్భంగా ఫీల్డ్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాత భవనంలో సరైన వసతులు లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్న తరుణంలో నూతన భవనంలోకి మార్చినట్లు తిరుపతి రీజనల్ హెడ్ రాంప్రసాద్ తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ దయాకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార పొట్లాలను అందజేస్తున్న శరత్‌బాబు

పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి కువైట్ ఎన్నారై యువ నాయకులు అద్దేపల్లి రామ్మోహన్ రాజు, స్వాతి దంపతుల కుమార్తె వర్షిక పుట్టినరోజు సందర్భంగా రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు, వాసవి సహృదయసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం బోయినపల్లె అరుంధతివాడలో పేదలకు భోజనం పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షులు శరత్‌బాబు మాట్లాడుతూ టిడిపి కువైట్ ఎన్నారై నాయకులు రామ్మోహన్ రాజు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లిలో టిడిపి జెండా ఎగురవేస్తాం

- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజాశక్తి-రామసముద్రం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేస్తామని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం రామసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ సమక్షంలో టిడిపి చేరినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధికి 2014 నుండి ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి తేడా చూస్తే కనీసం పది శాతం కూడా అభివృద్ధి జరగలేదని దుయ్యబట్టారు. తాను గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. తాను టిడిపి చేరడంతో టిడిపి శ్రేణులు, ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. టిడిపి బలోపేతం చేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ గౌడ్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివశంకర్, రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప, మాజీ సర్పంచులు రమణ, శ్రీనివాసులు, చిన్నా స్వామి, కృష్ణమూర్తి, నారెపల్లి శ్రీనివాసులు, రాజేష్ స్వామి, దినేష్ పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకులపై దాడులు శోచనీయం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతిపక్ష నాయకులపై మాత్రమే దాడులు చేస్తూ రాజ్యాంగ వ్యవస్థలు దుర్వినియోగం అవుతున్నాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఇడి, ఐడి, సిబిఐ తదితర రాజ్యాంగ వ్యవస్థలు దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై మాత్రమే దాడులు జరుగుతున్నాయని తెలిపారు. బిజెపి నాయకుల మీద దాడులు జరగడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు బిజెపిలో చేరితే దాడులు ఉండవని అన్నారు.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించి 9 రాష్ట్రాల్లో బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేశారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ చెబితే బిజెపి నాయకులకు అంత ఉలికిపాటు ఎందుకని తులసిరెడ్డి ప్రశ్నించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ఎన్నికలను ఎఎస్‌పి వి.రాజ్‌కమల్ పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఆయన పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఓటు వినియోగించడానికి వచ్చే ఓటర్లకు అన్ని వసతులు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. **నిమ్మనపల్లి :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ నిమ్మనపల్లెలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండి పట్టభద్రుల ఓటర్లు క్యూ లైన్లో బారులుతీరి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం పట్టభద్రులు 707 ఓట్లు ఉండగా 493 (69.73) శాతం ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయులు 5 మంది ఓటర్లు గా ఉండగా 5 మంది 100 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై ఫాతిమా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మదనపల్లి డిఎస్పీ కేశప్ప, మదనపల్లి సీఐ సత్యనారాయణ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. **స్పృహతప్పిన మహిళ :** మండలంలోని బండ్లపై గ్రామానికి చెందిన ఎ.ధనుంజయ భార్య ఎం.లత ఎమ్మెల్సీ ఓటును వినియోగించు కొనేందుకు హైదరాబాద్ నుంచి నిమ్మనపల్లికు భర్తతో కలసి వచ్చారు. ఓటు వేయడానికి క్యూలైన్‌లో నిలబడి ఉండగా ఆమె బాలింత కావడంతో ఒక్కసారిగా కళ్ళ తిరిగి స్పృహ తప్పి కిందపడిపోయారు. ఎస్ఐ ఫాతిమా ఆమెను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి పోలీస్ వాహనంలో తరలించి చికిత్స అందించారు. **రైల్వేకోడూరు :** పట్టణంలోని హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విశ్వనాథరెడ్డి, రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ రాజు, మార్కెట్‌కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు సర్పంచులు హరిక్రిష్ణరెడ్డి, సుబ్రహ్మణ్యం, రాజు, శ్రీరామ్, వినోద్ కె.బుడుగుంటపల్లె సర్పంచ్ రాధ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ యజ్ఞం చంద్రశేఖర్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలో పట్టభద్రులు 747 ఓట్లు, ఉపాధ్యాయులు 46 ఓట్లు ఉండగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 747 గాను 596 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 46 గాను 45 ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఓట్లు 79.78శాతం, ఉపాధ్యాయుల ఓట్లు 98. 98 పోలింగ్ శాతం నమోదు అయ్యిందని ఎన్నికల అధికారి నరసింహులు తెలిపారు. జిల్లా పరిషత్‌హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వెంటనే గట్టి చర్యలు చేపట్టాలని సిఐ వరప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమారులకు ఆదేశాలు జారీ చేశారు. **వీరబల్లి :** 980 పట్ట భద్రుల ఓట్లకు గాను 705 ఓట్లు పోల్ అయ్యాయి. 72.25 శాతం పోలింగ్ నమోదైంది. మహిళలు184 మంది, పురుషులు 521 మంది తమ ఓటును వినియోగించు కున్నారు.55 ఉపాధ్యాయ ఓట్లకు గాను 48 ఓట్లు పోల్ అయ్యాయి. 87 శాతం పోలింగ్ జరిగింది. మహిళలు11, పురుషులు 37 మంది ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించు కున్నారు. **కలికిరి :** మండలంలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 1554 పట్టభద్రుల ఓట్లు ఉండగా అధికారులు రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. అందులో 68.79శాతంతో 1069 మంది, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉపాధ్యాయులు 93 మందికి ఉండగా 89.2 శాతంతో 83 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాయచోటి డిఎస్‌పి శ్రీధర్ పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటింగ్ జరిగే తీరును పరిశీలించారు. తహశీల్దార్ భాగ్య లత ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని స్థానిక ఎస్‌బివిడి సభ హై స్కూల్‌లో ఎమ్మెల్సీ ప్రశాతంగా ముగిసినట్లు తహశీల్దార్ నరసింహ కుమార్ తెలిపారు. మండలంలో 922 పట్టుబద్రుల ఓట్లు ఉండగా 680 మంది ఓటింగ్ లో పాల్గొనడం జరిగిందని, 89 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా వారిలో 84 మంది ఓటింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, విఆర్‌ఒలు సోమశేఖర్ రెడ్డి, అంజయ్య, విఆర్ఎలు రవి, శీను సిబ్బంది పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 1945 మంది ఓటర్లు ఉండగా అందులో 1465 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలంలో 230 మంది ఓటర్లకుగాను 225 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ విశ్వనాథరెడ్డి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. **నందలూరు :** స్థానిక ఉర్దూ హైస్కూల్లో ఏర్పాటుచేసిన 87వ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు, 39వ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. మొత్తం 942 పట్టభద్రుల ఓట్లకు గాను 704 ఓట్లు, 74.7 శాతం పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 75 ఉపాధ్యాయ ఓట్లకు గాను 65 ఓట్లు పోలయ్యాయి. 86.6 శాతం ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబ సూర్యనారాయణ ఓటింగ్ సరళిని పరిశీలించారు. తాసిల్దార్ ఉదయ్‌శంకర్‌రాజు ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. **పెద్దమండ్యం :** ఎంపిడిఒ కార్యాలయములో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 748 పట్టభద్రులగాను 547, 13 ఉపాధ్యాయులుఓట్లు గాను 13మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పోలింగ్ సెక్టరీయల్ ఆఫీసర్ విజయమోహన్ తెలిపారు. పోలింగ్ సరళిని తహశీల్దార్ నిర్మాలదేవి, సిఐ షాదిక్‌అలి , ఎస్ఐ వెంకటేష్ పరిశీలించారు. **గాలివీడు :** మండలంలో చెదురు ముదురు ఘటనలు మినహా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. 1119 పట్టభద్రుల ఓటర్లకు గాను 872 ఓట్లు పోలయ్యాయి 78 శాతం నమోదైంది. గ్రాడ్యుయేట్ ఓట్లు పోలైన అందులో 646 పురుషులు, 226 స్త్రీలు ఉన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 64 మందికి గాను 62 మంది ఓటును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని సజావుగా జరిగిందని తహశీల్దార్ దైవాదీనం తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారి పార్టీ ఓటుకు వెయ్యి రూపాయలు ఇచ్చినా ఓటర్లు వైసిపికి గట్టి బుద్ధి చెప్పడానికి గట్టి చర్య తీసుకున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. లక్కిరెడ్డిపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కేడియం లక్ష్మయ్య, ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి మధ్య ఘర్షణ, వాగ్వివాదం చోటు చేసుకుంది. **ములకలచెరువు :** మండలంలో పట్టుభద్రులు 309 ఓట్లుకు గాను 654, 71.94 శాతం, ఉపాధ్యాయ 53 మందికి గాను 40, 92 45శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను ఎఎస్‌పి రాజ్ కమాల్ తనిఖీ చేశారు. **రాజంపేట అర్బన్ :** రాజంపేట డివిజన్ కేంద్రంలోని రాజంపేట, నందలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, పెనగలూరు, చిట్వేల్ మండలాల్లో సోమవారం జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. పట్టణంలో మన్నూరు జడ్‌పి ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఓటర్లకు సంబంధించి సాయంత్రం నాలుగు గంటలు దాటినప్పటికీ భారీ సంఖ్యలో ఓటర్లు క్యూ లైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజంపేటలో 420 ఉపాధ్యాయుల ఓటర్లు ఉండగా 388 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.3665 మంది పట్టభద్రులు ఉండగా 2503 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ పక్రియ సరళిని ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి, సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి శివ భాస్కర్ రెడ్డి భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ బందోబస్తు విధుల్లో పట్టణ సిఐ నరసింహారావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ భక్తవత్సలం, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో పట్టభద్రులు 810 మంది గాను 582 మంది ఓట్లు వేశారు. 71.85 శాతం పోలింగ్ నమోదయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 13 మందికి గాను 11 మంది మాత్రమే ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 84.6 శాతం ఓటింగ్ నమోదయింది. ఎఎస్‌పి రాజ్ కమల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. తహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్ కుమార్ ఎన్నికల నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పించారు. **కురబలకోట :** మండలంలో 1274 మంది పట్టభద్రులకు గాను 967 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు 37 మంది ఉపాధ్యాయులకు గానూ 32మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. **పీలేరు :** తూర్పు రాయలసీమ ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ పరిధిలోని పీలేరు, కెవి.పల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి మండలాల్లోనూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజశేఖర్ ఇచ్చిన సమాచారం మేరకు నియోజకవర్గం పరిధిలోని 758 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 702 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 93 శాతం ఓట్లు పోలయ్యాయి. 9,398 మంది పట్టభద్రులకుగాను 6,223 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 66.21 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలాల వారీగా ఉపాధ్యాయ ఓట్లు మండలంలో 469-440 మంది, కెవి.పల్లి 42-35, కలకడ 38-36, గుర్రంకొండ 50-47, వాల్మీకిపురం 66-61, కలికిరి 93-83 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు పీలేరు మండలంలో 3,148-2046, కె.వి పల్లి 953 - 592, కలకడ 1,188-780, గుర్రంకొండ 1,310-866, వాల్మీకిపురం 1,248-870, కలికిరి 1,551- 1,069 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నికల అధికారిగా పంచాయితీరాజ్ డిఇ భాస్కర్ వ్యవ హరించగా తహసిల్దార్ జి.రవి, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి పర్యవేక్షించారు. రాయచోటి డిఎస్‌పి శ్రీధర్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్థానిక సిఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ నరసింహుడు, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. **వాల్మీకిపురం :** స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి ఉదయాన్నే ఓటర్లు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వైసిపి, టిడిపి పార్టీలు పోలింగ్ కేంద్రానికి కొంత దూరంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసుకొని ఓటర్ స్లిప్పులు అందించి ఓటర్లకు సహకరించారు.ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, వైసిపి శిబిరానికి చేరుకొని పోలింగ్ సరళి గురించి ఆరా తీశారు. పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులకు సంబంధించి 1248 ఓట్లకు గాను 870 ఓట్లు, 68 శాతం, ఉపాధ్యాయులకు సంబంధించి 66 ఓట్లకు గాను 61 ఓట్లు, 92 శాతం పోలయ్యాయి. వైసిపి మండల కన్వీనర్ నీళ్ల భాస్కర్, ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, జర్రావారిపల్లె సర్పంచ్ ముని భాస్కర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ కలీమ్, వైసిపి నాయకులు చింతల ఆనంద రెడ్డి, శ్రీధర్ రాయల్, కువైట్ ఇబ్రహీం, రాయుడు, రవి, సైఫుల్లా, మహబూబ్ బాషా, రవీంద్రారెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఫరూక్, లక్ష్మీనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నిమ్మనపల్లి : పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న డిఎస్‌పి కేశప్ప

విభిన్న ప్రతిభావంతుడిని పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళుతున్న సహాయకులు

క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దమండ్యం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు..పెద్దమండ్యం మండలం కలిచెర్ల పంచాయతీ, ఎర్రచేనుపల్లెకు చెందిన వెంకట్రమణ కుమారుడు యం.మల్లికార్జున(32) సొంత పనుల నిమిత్తం పెద్దమండ్యంకు వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా మలుపు వద్ద ఆటో ఢీకొంది. ఈ ప్రమాధంలో తీవ్రంగా గాయపడిన మల్లికార్జునను కుటుంబీకులు స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈఘటనపై పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. **పెద్దమండ్యం :** ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ వివరాల మేరకు..మండలం పరిధిలోని కలిచర్ల పంచాయతీ ఎర్రజెనిపల్లికి చెందిన వెంకటరమణ కుమారుడు మల్లికార్జున(32) సొంత పనిమీద ద్విచక్ర వాహనం లో పెద్దమండ్యంకి వెళ్ళాడు. తన సొంతపనులు ముగించుకొని తిరిగి స్వగ్రామంకు బైకులో వస్తుండగా మార్గ మధ్యంలో కలిచర్లక్రాస్ వద్ద బైకును ఆటో ఢీకొనడంతో మల్లికార్జున తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి కి తరలించగా, ఆసుపత్రి లో వైద్యం పొందుతూ మృతి చెందాడు.
రాయచోటి టౌన్ : పట్టణ పరిధిలోని చిత్తూరు రింగ్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణరెడ్డిపల్లెకు చెందిన తరుణ్ అనే బాలుడు మృతి చెందగా, మరొకరికి యువకుడికి గాయాలయ్యాయి. నారాయణ రెడ్డి పల్లెకు చెందిన తరుణ్, భూపతి ద్విచక్ర వాహనంలో రాయచోటికి వెళ్తుతుండగా రింగ్‌రోడ్డు వద్ద రాగానే ముందు వెళ్తున్న లారీని ఒవర్ టెక్ చేయబోయి లారీ టైర్ కింద పడడంతో తరుణ్ అక్కడికక్కడే మృతి చెందగా భూపతికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘట స్థలానికి ట్రాఫిక్ ఎస్ఐ మొహమ్మద్ రఫీ చేరుకొని పరిశీలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.
కలకడ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. మండలంలోని రాజీవ్‌నగర్‌కాలనీకి చెందిన అబ్దుల్లా కుమారుడు ఖాదర్‌వలి ద్విచక్ర వాహనంలో రాయచోటి వైపు నుండి కలకడ వస్తుండగా ఇదే క్రమంలో వేలూరు నుండి హైదరాబాద్ వెళుతున్న కారు ఖాదర్‌వలి ప్రయాణిస్తున్న ద్విచక్రహాన్ని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై ఉన్న ఇందిరమ్మ కాలనీ వద్ద ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఖాదర్‌వలికి రక్త గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా రాయచోటికి తరలించి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించి వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో మృతుడు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.
మదనపల్లె అర్బన్ : ట్రాక్టర్ ఢీ కొని యువకుడి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు..కర్ణాటక రాష్ట్రం తుముకూరు జిల్లా కడగనహల్లి మండలం పర్తిహల్లికి చెందిన హనుమంతప్ప కుమారుడు రవిచంద్ర(28) సోమవారం స్థానిక కదిరిరోడ్డు నందు నడుచుకుంటూ వెలుతుండగా స్థానిక వీరబ్రమ్మేంద్ర గుడి సమీపంలో ట్రాక్టర్ ఢీ కొంది. ఈ ప్రమాంలో తలపై చక్రాలు వెల్లడంతో తల నుజ్జు నుజ్జు అయి అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘర్షణలో ముగ్గురు మహిళలకు గాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఘర్షణలో ముగ్గురు మహిళలు గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రామ్మోహన్ కథనం మేరకు వివరాలు.. మండలంలోని ఆలేటిపల్లి చెందిన బొల్లి రవీంద్ర భార్య సుధామణి నాగమ్మ, సునందమ్మ మరి కొందరు కలిసి ఆదివారం ఉదయం కూలిపనికి వెళ్తుండగా అదేగ్రామానికి చెందిన గోపాల్, అతని అక్కలు రాధమ్మ, వెంకటసుబ్బమ్మలు ఈ దారిలో మీరు నడవడానికి వీలులేదని చెప్పడంతో వారు ఒకరిపై ఒకరు ఘర్షణపడ్డారు. ఈ ఘర్షణలో సుధామణి, నాగమ్మ, సునందమ్మలపై గోపాల అక్కలు రాధమ్మ, వెంకటసుబ్బమ్మలు దాడి చేశారని తెలిపారు. సుధామణికి తలపైన తీవ్ర గాయమైనట్లు చెప్పారు. నాగమ్మ, సునందమ్మలకు గాయాలయ్యాయి. సుధామణి ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

మరో ఇద్దరికి తీవ్రగాయాలు..

మదనపల్లె అర్బన్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలి కథనం మేరకు వివరాలు.. మండలంలోని తట్టివారిపల్లెకు చెందిన రాధమ్మ(61) స్థానిక వైయస్ విగ్రహం వద్ద రోడ్డుపై నిలిబడి ఉండగా ద్విచక్రవాహం డీకొంది ఈ ప్రమాదంలో వృద్దురాలితో పాటు అదే గ్రామానికి చెందిన ద్విచక్రవాహన దారుడు అనురుద్దీన్‌లు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు గాయపడిన వారిని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-పీలేరు

వాహనంతో సహా ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేసినట్లు పీలేరు అటవీ శాఖ సంచార నిఘా విభాగం డిఎఫ్ఒ కిరణ్ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని తమకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం సోమల మండలం, కందూరు సమీపంలో కాపు కాచి, అటు వైపు వచ్చే వాహనాల తనిఖీ చేశామన్నారు. గమనించిన స్మగ్లర్లు వాహనాన్ని ఆపి పారిపోతుండగా వారిలో ఒకరైన తమిళనాడుకు చెందిన దొరస్వామి పట్టుబడ్డాడని చెప్పారు. ఆ వాహనాన్ని పరిశీలించగా అందులో 170 కేజీల బరువు గల ఆరు ఎర్రచందనం దుంగలు కనుగొన్నామని అన్నారు. వాహనంతో సహా పట్టుబడిన ఎర్రచందనం దుంగల విలువ రూ.10 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పారిపోయిన నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎఫ్ఒ చెప్పారు. ఈ దాడుల్లో ఎఫ్‌ఆర్ఒ ఎన్. వెంకట్రమణ, ఎఫ్‌బిఒలు ప్రతాప్, కుప్పుస్వామి, డ్రైవర్ చరణ్ ప్రొటెక్షన్ వాచర్ ప్రభుతేజ పాల్గొన్నారు.

పట్టుబడిన నిందితుడు, ఎర్రచందనం, వాహనంతో నిఘా విభాగ బృందం

వారపుసంతతో ట్రాఫిక్ అవస్థలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : మండల కేంద్రమైన నిమ్మ నపల్లిలో ప్రతి సోమవారం జరుగు వారపుసంత రోజున స్థానిక బస్టాండ్ లో ట్రాఫిక్ జామ్‌తో వాహనాల రాక పోకలకు, ప్రజలకు తీవ్ర అంతరాయం వాటిల్లు తుంది. బస్టాండ్‌లో నిరంతరం ద్విచక్ర వాహనాలను, ఆటో డ్రైవర్లు రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా గంటల తరబడి నిలబెట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక సంబంధించిన అధికారులు చర్యలు తీసుకుని ద్విచక్రవాహనాలు, ఆటోలు నిలబడకుండా చర్యలు తీసుకొని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్‌తో నిలిచిపోయిన వాహనాలు

ఎన్నికల్లో బహిరంగంగానే అక్రమాలు : ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ల టౌన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో అధికార పార్టీ ఓటర్లను ప్రలోభ పెట్టి బహిరంగంగా డబ్బులు పంచి అక్రమాలకు పాల్పడిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సగిలి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆయన పోరుమామిళ్లలో మాట్లాడుతూ ఎన్నిక లలో ఉన్నత చదువులు చదువుకున్న ఉపాధ్యాయులు, పట్టభద్రులకు కూడా డబ్బుని ఎరగా చూపి అధికార పార్టీ కొనుగోలు చేస్తుంటే అధికారులు చూస్తూ ఉండిపోయారని వాపోయారు. ఇలాంటి అక్రమాలతో ప్రజాస్వామ్యం ఏవిధంగా మనగలుగుతుందని ప్రశ్నించారు.

గర్భిణీకి రక్తదానం

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని తిరువెంగలాపురం గ్రామానికి చెందిన చంద్రకళ అనే గర్భిణి పోరుమామిళ్ల ప్రయివేట్ ఆస్పత్రిలో ప్రసవం కోసం చేరారు. ఆపరేషన్ నిమిత్తం ఆమెకు ఓ పాజిటివ్ రక్తం కావాలని వైద్యులు సూచించారు. ఆమె బంధువులు రక్తం కోసం ప్రయత్నించగా రైట్ హ్యాండ్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించారు. ట్రస్టు వ్యవస్థాపకులు నాయబ్‌రసూల్ స్పందించి పోరు మామిళ్లకు చెందిన టి. కల్యాణ అనే యువకుడు ఓ పాజిటివ్ రక్తదానం చేశారు.

ఇంజినీరింగ్ విద్యార్థికి బాసట

కడప అర్బన్ : నగరంలోని బాసట సేవా సంస్థ మిత్రులు, దాతలు, సభ్యుల సహ కారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మరి యాపురానికి చెందిన బి.వర్షిత అన్నమాచార్య ఇంజినీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదు వుతోంది. విద్యార్థిని ల్యాప్‌టాప్ కొనుగోలుచేసేందుకు ఇబ్బంది పడుతున్న సందర్భంలో చిన్నచౌక్‌కు చెందిన లక్ష్మిరెడ్డిని బాసట సంస్థ ప్రతినిధులు సాయం చేయాలని కోరారు. ఆయన సహకారంతో రూ. 36 వేలు విలువ చేసే ల్యాప్ టాప్‌ను విద్యార్థినికి అందజేశారు. కార్య క్రమంలో బాసట ఫుడ్ టీమ్ సభ్యులు కె. చంద్రమౌళి రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

లాప్ టాప్ అందజేస్తున్న బాసట బాలాజీ రావు

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE : MADANAPALLE

O.S. NO : 23/2008

S. Gaffar Saheb (died) by his L.Rs.,S.Roshan Bee and others. **...Plaintiffs**

Vs

S. Hussain Bee @ S. Mustari(Died)and others. **...Defendants**

I.A.No. 304 of 2020
O.S.No. 23 of 2008

TO,
S.Gaffar Saheb (died) & others. **...Petitioners**
S.Hussain Bee @ S.Mustari (Died) & Others. **...Respondents**

NOTICE

To
R60: K.S.Noorjahan Wife of Late Kolimi @ Shaik Nazeer,
R61: K.S.Sameer Basha S/o. Late Kolimi @ Shaik Nazeer,
R62: K.S.Shameera D/o. Late Kolimi@ Shaik Nazeer,
R63: K.S.Moula S/o. Late Kolimi@Shaik Nazeer,
R64: K.S.Tazeer Basha S/o. LateKolimi @ Shaik Nazeer,
R60 to R64 are residing at House No.4-400/7/5/1, Pyara Nagar, Madanapalle town, Chittoor district Now Annamayya district.

Notice

Please take notice that the above I.A. i.e., 1.A. No. 304 of 2020 stands posted to 20/03/2023 for your appearance before the above said Hon'ble Court at 10.30 am., if you fails to appear before the Court through your pleader or in person,the matter will be heard and decided Exparte.

B.BHUJANGA RAO B.Sc.,L.L.B.,
Advocate For Petitioner
MADANAPALLI.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE : MADANAPALLE

O.S. NO : 23/2008

S. Gaffar Saheb (died) by his L.Rs.,S.Roshan Bee and others. **...Plaintiffs**

Vs

S. Hussain Bee @ S. Mustari(Died)and others. **...Defendants**

I.A.No. 173 of 2022
O.S.No. 23 of 2008

TO,
S.Gaffar Saheb (died) & others. **...Petitioners**
S.Hussain Bee @ S.Mustari (Died) & Others. **...Respondents**

NOTICE

To
R65: Shareef S/o. Late S. HaziPyarejan,
R66: Mahe Mubin D/o. Late S.HaziPyarejan,
R67: Kouser D/o. Late S.Hazi Pyarejan,
R68: Mahaboobiya D/o. Late S.HaziPyarejan,
R69: Almas D/o. Late S.HaziPyarejan,
R65 to R69 are residing at HouseNo.12/5, Thagajara Street, Madanapalle town, Chittoor district Now Annamayya district.

Notice

Please take notice that the above I.A. i.e., 1.A. No. 173 of 2022 stands posted to 20/03/2023 for your appearance before the above said Hon'ble Court at 10.30 am., if you fails to appear before the Court through your pleader or in person,the matter will be heard and decided Exparte.

B.BHUJANGA RAO B.Sc.,L.L.B.,
Advocate For Petitioner
MADANAPALLI.

CHANGE OF NAME

I NoTJ-7503N NB Sub KURRAPOTHALA REDDI SWAMY of 125 1NF BN(TA) The Guards, Tirumalgiri intend to change my Ist Son's name from "K.REDDI VENKAT SAI THARUN" to "KURRAPOTHALA REDDI VENKAT SAI THARUN" my 2nd Son name from "K.REDDI VIGNESH" to "KURRA POTHALA REDDI VIGNESH" S/o KURRAPOTHALA REDDI SWAMY.This is for all future purpose.